# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్సే..

• ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


గట్టులో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

గట్టు, ఏప్రిల్ 17: తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గట్టు బస్టాండు ఆవరణలో బుధవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పాల్గొన్నారు. నాగర్‌కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని కోరారు. బీజేపీ దేవుడి పేరుతో ఓట్లను దండుకోవడానికి ప్రయత్నిస్తోందని ఎద్దేవా చేశారు. కృష్ణా జలాల వాటాను తేల్చని బీజేపీని ఎందుకు ఆదరించాలని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు మాత్రమే ప్రజలను ఓట్లు అడుగడానికి హక్కు ఉందన్నారు. కాంగ్రెస్‌లో పార్టీకి కష్టపడిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని గట్టు ఎంపీటీసీ కృష్ణ వేదిక కింది నుంచి ప్రశ్నించగా.. మాజీ ఎమ్మెల్యే సంపత్ ఆయనను సముదాయించి ప్రచార రథంపైకి రప్పించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, డీసీసీబీ మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, పాల్గొన్నారు.

### కేంద్రంలో కూడా ప్రభుత్వం ఏర్పాటైతే..

కేటీదొడ్డి, ఏప్రిల్ 17: ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని, అదే ప్రజల ఆశీర్వాదంతో కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే కేంద్రం ఇచ్చిన ఐదు గ్యారెంటీలు, రాష్ట్రం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దగాకోరు బీజేపీని గద్దె దించాలంటే హస్తం గుర్తుకు ఓటెయ్యాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎంపీ అభ్యర్థి మల్లురవి పాల్గొన్నారు.

# నల్ల చెరువులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

• గాలింపు చర్యలను పరిశీలించిన ప్రణాళికా సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి


నల్ల చెరువు వద్ద పరిశీలిస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 17: జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో గల్లంతైన ఉందెకోటి కృష్ణయ్య మృతదేహం బుధవారం లభ్యమైంది. మంగళవారం చెరువులోకి ముగ్గురు వెళ్లగా ఇద్దరు ఒడ్డుకు చేరుకోగా.. ఒకరు గల్లంతైన ఘటన తెలిసిందే. మంగళవారం రాత్రి చీకటి కావడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. బుధవారం ఉదయం గజఈతగాళ్ల పడవలతో పోలీసులు, ఫైర్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వేర్వేరుగా నల్ల చెరువుకు చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి త్వరితగతిన వేగంగా గాలింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చివరికి ఉందెకోటి కృష్ణయ్య(42)ను వెతికి వెలికితీసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. గాలింపు చర్యల్లో మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ, కౌన్సిలర్ పద్మ పరశురాం, కాంగ్రెస్ నాయకులు కిరణ్‌కుమార్, సతీశ్‌కుమార్, జెడ్పీటీసీ వెంకటయ్యయాదవ్, వెంకటేశ్, కృష్ణయాదవ్, కిరణ్‌కుమార్, అగ్నిమాపక శాఖ సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సై రామరాజు తదితరులు ఉన్నారు.

# ఎరువుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

• వ్యవసాయశాఖ ఏడీఏ సక్రియానాయక్


ఎరువుల దుకాణాల్లోని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ఏడీఏ సక్రియా నాయక్

అయిజ, ఏప్రిల్ 17 : ఎరువులు, రసాయనిక ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వ్యవసాయశాఖ ఏడీఏ సక్రియానాయక్ డీలర్లను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ దుకాణాల్లోని రికార్డులను ఏడీఏ తనిఖీ చేశారు. డీలర్లు దుకాణాలకు సరఫరా చేసిన ఎరువులు, రసాయనిక మందుల వివరాలను రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు. గోదాంల్లోని నిల్వల ఆధారంగా రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. దుకాణంలో ఉన్నా ఎరువుల వివరాలను బోర్డులో పొందుపర్చాలన్నారు. 2024-25 ఏడాది వానకాలం పంటలకు అవసరమైన ఎరువులు దిగుమతి చేసుకొని నిల్వ చేసుకోవాలని డీలర్లకు సూచించారు. కార్యక్రమంలో శ్రీరామ ట్రేడర్స్ అధినేత యుగంధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# గుట్టలు మింగేస్తుండ్రు

• యథేచ్ఛగా మట్టి మాఫియా తవ్వకాలు
• అధికార పార్టీ నాయకుల అండతో వ్యవహారం
• అధికారులకు సమాచారమిచ్చినా పట్టించుకోని వైనం


మల్లెందొడ్డిలో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు (ఫైల్)

గద్వాల అర్బన్, ఏప్రిల్ 17: జిల్లాలో మట్టి మాఫియా రోజురోజుకు విజృంభిస్తున్నది. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో పెద్దపెద్ద గుట్టలను రాత్రింబవళ్లు తేడా లేకుండా గుట్టుగా కరిగిస్తున్నారు. ఈ క్రమంలోనే జిల్లాలో మల్దకల్ మండలంలోని మల్లెందొడ్డి సమీపంలోని (కావులేని కుంట) ప్రభుత్వ స్థలంలో మట్టి మాఫియా గత శనివారం తమపని మొదలు పెట్టింది. గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుల అండతో ప్రభుత్వ స్థలంలో ఉన్న మట్టిని తమ సొంత పనుల నిమిత్తం జేసీబీ, ట్రాక్టర్ల సాయంతో కొల్లగొడుతున్నారు. శనివారం పగలు మాత్రమే వందల ట్రాక్టర్లలో మ ట్టిని తరలించినట్లు గ్రామస్తులు ఆరోపించారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు పోలీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినా స్పందించలేదని వివరించారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తరలించడం ఏంటని, అందులో అధికారులకు సమాచారం అందించినా పట్టించుకోకపోవడం ఏంటని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

### మట్టి తరలింపుపై ఆరా తీస్తున్నాం

అక్రమంగా ఎవరైనా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటాం. మండలంలోని మల్లెందొడ్డిలో మట్టి తరలింపు విషయంపై ఆరా తీస్తున్నాం. మట్టి తరలింపులో అనుమతులు ఉన్నాయా లేవా.. అన్న విషయాలతో పాటు మట్టిని ఎవరు తరలించారో పూర్తిస్థాయిలో విషయాలను తెలుసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటాం

– సురేశ్, ఎస్సై, మల్దకల్

### సమాచారం అందలేదు

మల్లెందొడ్డిలో అక్రమంగా మట్టి తరలింపు సమాచారం అందలేదు. గతంలో గ్రామంలో వీఆర్ఏలు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా తక్షణమే సమాచారం అందిస్తే స్పందించే వాళ్లు. అలాగే ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నాం.

– మద్దిలేటి, ఆర్ఐ, మల్దకల్

## 'కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దు'

గద్వాల అర్బన్, ఏప్రిల్ 17: రాష్ట్రంలోని మూడు ఎస్సీ రిజర్వ్‌డు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకుండా ద్రోహం చేస్తున్నదని ఎమ్మార్పీస్ సంఘం నాయకులు ఆంజనేయులు, భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 12 శాతం కలిగిన మాదిగలకు ఒక్క అవకాశం కల్పించకపోవడం విడ్డూరమని విమర్శించారు. మాదిగలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేయకూడదని కోరారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నేటివరకు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ఏమీ అమలు చేయలేదని, ప్రజలను పట్టించుకున్న పాపానపోలేదని ఎద్దవా చేశారు. ప్రజలు ఓటు వేసే సమయంలో ఆలోచించి ప్రజా సంక్షేమం కోసం పాటుపడే పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎల్లప్ప, శంకర్, బుచ్చన్న, రంజిత్‌కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత..

రాజోళి, ఏప్రిల్ 17: అనుమతుల లేకుండా మండల కేంద్రం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మినీ టిప్పర్ పట్టుబడినట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం మంగళవారం రాత్రి మండల కేంద్రం నుంచి పెద్ద తాండ్రపాడు గ్రామానికి వెళ్తున్న టిప్పర్‌ను పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. టిప్పర్ యజమాని తిరుమలేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

పెబ్బేర్, ఏప్రిల్ 17: పట్టపగలే వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ చేసిన ఘటన బుధవారం మండలంలోని జనుంపల్లిలో చోటుచేసుకున్నది. గ్రామంలో ఓటరిగా నివాసం ఉంటున్న వృద్ధురాలి రంగమ్మ దగ్గరికి మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి వచ్చి దాహంగా ఉంది మంచినీళ్లు కావాలని అడిగాడు. దీంతో నీళ్ళు తెచ్చేందుకు రంగమ్మ ఇంట్లోకి వెళ్లగా.. వెంబడించిన అంగతుకుడు మెడలో ఉన్న తులంన్నర బంగారం గొలుసును లాక్కెళ్లాడు. ప్రతిఘుంటించిన వృద్ధురాలు గట్టిగా కేకలు వేస్తూ కింద పడిపోవడంతో తీవ్రం గా గాయపడింది. చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం ఇచ్చి రంగమ్మను దవాఖానకు తరలించారు. కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు.

## పది క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

రాజోళి,ఏప్రిల్ 17: మండలంలోని ముండ్లదిన్నె గ్రామంలో పది క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడినట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం గ్రామానికి చెందిన నాయక మల్లికార్జున్ హోటల్ పనిచేస్తున్నాడు. గ్రామంలో తక్కువ ధరకు పది క్వింటాళ్ల రేషన్ బియ్యం కొనుగోలు చేసి తన పశువుల పాకలో నిల్వచేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పశువుల పాకలో తనిఖీలు చేసి రేషన్ బియ్యం గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమెదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ముగిసిన బండలాగుడు పోటీలు

చిన్నంబావి, ఏప్రిల్ 17: శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని పెద్దదగడలో ఉడుతల భాస్కర్ సహకారంతో నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలు బుధవారంతో ముగిశాయి. పోటీల్లో మొత్తం 10జతల వృషరాజములు పాల్గొనగా మొదటి బహుమతి రైతు శ్రీహరి ఎడ్లు, రూ.25వేలు, ద్వితీయ బహుమతి వెంకటేశ్ ఎడ్లు రూ.20 వేలు, తృతీయ బహుమతి చనమోని గంగ ఎడ్లు రూ.15 వేలు, నాలుగో బహుమతి బుచ్చన్న ఎడ్లు రూ.10వేల నగదు బహుతులు గెలుపొందారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్నారై కల్యాణ్‌కుమార్, ఎంపీటీసీ పుష్పావతి హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్‌రావు, రాంచంద్రారెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, చిదంబరెడ్డి, బొల్లు నర్సింహ, శ్రీహరి, చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదానం మహాదానం

• ఎమ్మెల్యే విజయుడు


రాజోళిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

రాజోళి, ఏప్రిల్ 17: రక్తదానం మహాదానం, ప్రతిఒక్కరూ రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. రాజోళి మండల కేంద్రంలో బుధవారం మాజీ సర్పంచ్ శ్రీరామ్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆయన అభిమాన సంఘాల అధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 54మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగ్గి రెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, నాయకులు,యువత పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

• సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ


మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్‌వేస్లీ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 17: త్వరలో జరుగనున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీని ఓడించి వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో వామపక్షాల జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర నాయకుడు కృష్ణారెడ్డి, జాన్‌వెస్లీ హాజరై మాట్లాడారు. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై ప్రధాని స్పందించకపోవడంతో వారిని మోదీ పరామర్శించిన పాపానపోలేదని దుయ్యబట్టారు. బీజేపీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో ప్రజాసమస్యల పరిష్కారానికి ఏ మాత్రం స్పష్టమైన విధానం చూపలేదన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తు మళ్లీ అధికారంలోకి వస్తే నిర్బంధకాండ పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కులాలు, మతాల మధ్య విద్వేషాలు పెంచుతూ ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని, 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని తిరగరాస్తామని ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు. సదస్సులో సీపీఎం జిల్లా కార్యదర్శి జబ్బార్, ఆంజనేయులు, గోపి, బాల్‌రెడ్డి, ప్రసాద్, లక్ష్మి, రాజన్న, గణేశ్, రాజు ఉన్నారు.

# కాంగ్రెస్‌ను ఎంపీ ఎన్నికల్లో బొందపెట్టాలి

• బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు

వనపర్తి, ఏప్రిల్ 17: రాష్ట్రంలో పంట సాగునీరు అందించలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బొంద పెట్టాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చిట్యాలలో చేపట్టిన బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారంలో కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి స్వప్రయోజానాల కోసం పాకులాడుతుందన్నారు. పదవులు ఉంటాయో, ఊడుతాయోనన్న చందంలా సీఎం రేవంత్‌రెడ్డి సభల్లో మాట్లాడుతున్న తీరును ప్రజలు అర్థం చేసుకోగలరని ఎద్దేవా చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి మద్దతుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్‌ను గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో దేవేందర్, శ్రీనివాసులుగౌడ్, బాలరాజు, దేశినేని భాస్కర్‌రావు, యాదగిరి, ప్రదీప్‌కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

### హిందువులకు క్షమాపణ చెప్పాలి..

రాజోళి, ఏప్రిల్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పక్కపార్టీలపై బురదజల్లుతూ చేసే వ్యాఖ్యలు సరైన పద్ధతి కాదని బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మంగళవారం రాజోళి మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన సభలో చేసిన మంత్రి జూపల్లి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా ఉన్నాయని మంత్రి వెంటనే హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# 'సర్వేపల్లి'ని స్ఫూర్తిగా తీసుకోవాలి


నివాళులర్పిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 17: మొదటి ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సర్వేపల్లి రాధాకృష్ణ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారుడు రాజరాంప్రకాశ్ మాట్లాడుతూ.. దేశ మొట్ట మొదటి ఉప రాష్ట్రపతి, రెండో రాష్ట్రపతి, భారతీయ తత్వవేత్తగా సర్వేపల్లి అనేక సేవలందించారన్నారు. ఉపాధ్యాయ వృత్తికి గుర్తింపు, గౌరవాన్ని తీసుకొచ్చినందుకు బిరుదును పొందారన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్‌గా వ్యవహరించి అనేక సేవలందించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఉద్యోగ, ప్రజాసంఘాల నేతలు బాలేమియా, గందం లక్ష్మయ్య, రమేశ్‌యాదవ్, చంద్రయ్యయాదవ్, శాంతన్న తదితరులు ఉన్నారు.


గాయపడిన కోతికి వైద్యం చేస్తున్న సిబ్బంది

## గాయపడ్డ వానరానికి వైద్య పరీక్షలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 17: జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో 11కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై కరెంట్ షాక్‌కు గురై కోతి గాయపడింది. ఉదయం జిమ్‌కు వెళ్లేవారు గమనించి సాగర్ ఎనిమల్ ప్రొటెక్షన్ అధ్యక్షుడు కృష్ణసాగర్‌కు సమాచారమిచ్చారు. కృష్ణసాగర్ మూడంతస్తుల భవనంపైకి చేరుకొని తల్లితోపాటు మిగతా కోతులు పడిపోయి ఉండడాన్ని గమనించి కష్టం మీద కోతిని బంధించి పశువైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన డాక్టర్ ఆంజనేయులు బృందంతో వైద్య చికిత్స అందించారు. కోతిని రక్షించి వైద్య పరీక్షలు చేయించిన కృష్ణసాగర్, అందుకు సహకరించిన మున్సిపల్ చైర్మన్ మహేశ్‌ను పలువురు అభినందించారు. అదే విధంగా ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సురేశ్‌సాగర్, మన్నెం, కుమ్మరి భాను, విష్ణు కూడా సహాయ సహకారాలు అందించారు.

## 'రైతుబీమా' నిరుపేదలకు వరం

పాన్‌గల్, ఏప్రిల్17: ఇంటికి పెద్దదిక్కు కోల్పోయిన రైతు కుటుంబాలకు రైతుబీమా పథకం వరంగా మారిందని మాజీ సర్పంచ్ జయరాములుసాగర్, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌సాగర్ అన్నారు. మండలంలోని మాందాపూర్‌కు చెందిన చిన్నపాగ కుర్మయ్య, తెలుగు బంగి ఎల్లమ్మ రైతులు ఇటీవల మృతి చెందారు. బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో రైతుబీమా పథకానికి అర్హత కలిగి ఉండడంతో ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున మంజూరైన చెక్కులను బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## కాంగ్రెస్ రెండు వర్గాల మధ్య ఘర్షణ


ధరూరులో ఘర్షణ పడుతున్న కాంగ్రెస్ నాయకులను నిలువరిస్తున్న పోలీసులు

ధరూర్, ఏప్రిల్ 17: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలకేంద్రానికి చెందిన కార్యకర్తల బుధవారం మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. మల్దకల్‌లో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిపై మరోవర్గం దాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో ఎలాంటి ప్రచారం జరగకూడదని ఆయన వర్గం పట్టుబట్టింది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయాన్ని గమనించిన పోలీస్‌లు ప్రత్యేక బందోబస్తు మధ్య ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ భీమ్‌కుమార్, ఎసైలు విజయ్‌కుమార్, పర్వతాలు, రాము, రామకృష్ణ, విజయ్‌భాస్కర్‌తోపాటు 25 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.20వేల వితరణ

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 17: ఈనెల 23న నిర్వహించే హనుమాన్ జయంతికి బుధవారం ఖిల్లాఘణపురం మాజీ సర్పంచ్ వెంకటరమణ నిర్వాహకులకు రూ.20వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమాన్ జయంతి నిర్వహణకు తనవంతు సహకారం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794


# వైభవంగా శ్రీరామనవమి

• రామనామంతో మార్మోగిన ఆలయాలు

**రఘువంశ రామయ్య.. సుగుణాల సీతమ్మ కల్యాణం సందర్భంగా వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల వ్యాప్తంగా బుధవారం రామనామం మార్మోగింది. శ్రీరామనవమి సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలపై సీతారాముల పెండ్లి వేద మంత్రాల నడు మ జరిపించారు. ఈవేడుకలను తిలకించేందుకు భక్తజనం భారీగా తరలిరావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. జై శ్రీరా మ్ నినాదాలతో ఆలయాల ప్రాంగణాలు మార్మోగాయి.**

**-నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఏప్రిల్ 17**


గోవర్ధనగిరిలో మంత్రి జూపల్లి కృష్ణా రావు


బూరెడ్డిపల్లిలో ఎమ్మెల్యే బండ్ల దంపతులు


ఉండవెల్లిలోని పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు


మదనాపురంలో రాముల వారి కల్యాణానికి విచ్చేసిన భక్తులు

వనపర్తిలో రామాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

దాతలు ఆలయాల్లో మజ్జిగ, తాగునీరు, పానకం, అన్నదాన కార్యక్రమా లు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జై శ్రీరామ్ నినాదాలతో యువకులు బైకు ర్యాలీలు నిర్వహించారు. వీపనగండ్ల మండలంలోని గోవర్ధనగిరి, చిన్నంబావి మండలంలోని వెలుగొండ గ్రామంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై పూజలు చేశారు. గద్వాల మండలంలోని గోనుపాడు, సంగాల, పట్టణంలోని రాంనగర్, కన్యకాపరమేశ్వరి, నదీ అగ్రహారం, చింతలపేట ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ధరూర్ మండలంలోని బూరెడ్డిపల్లిలో నిర్వహించిన రాములోరి కల్యాణంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉండవెల్లి మండల కేంద్రంలోని రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే విజయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.బీచుపల్లి క్షేత్రంలోని కోదండరామాలయంలో స్వామివారి కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉత్తనూర్ గ్రామంలో కల్యాణం అనంతరం రథోత్సవంపై సీతారామల క్ష్మణులు ఊరేగించారు. అలాగే కొత్తకోట రాఘవేంద్రస్వామి కల్యాణ మండపం, కోట్ల ఆంజనేయస్వా మి ఆలయం, కనిమెట్ట, సంకిరెడ్డిపల్లి, పామాపురం, మిరాసిపల్లిలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవానికి ఎ మ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, సతీమణి కవిత హాజరై పూజలు చే శారు.

గోపాల్‌పేటలోని కోదండరామస్వామి, బుద్దారం గండి శ్రీఆంజనేయస్వామి ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు, ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్యరెడ్డి పాల్గొని పూజలు చేశారు. అలాగే గోపాల్‌పేట కోదండరామస్వామి ఆలయ వద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న (1991-92) బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థులు భక్తులకు అన్నదానం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం, వేంక టేశ్వర ఆలయంలో నిర్వహించిన కల్యాణానికి ప్రణా ళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, జెడ్పీ చైర్మన్ లోకనా థ్‌రెడ్డి హాజరై పూజలు చేశారు.